GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్





సంపుటి : 7 | సంచిక : 373 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం 22-07-2025 | పేజీలు : 3

# 15 రోజులు కొత్త రేషన్ కార్డులు పంపిణీ

- కలెక్టర్లతో సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్
- హాజరైన మంత్రులు, ఉన్నతాధికారులు

**టీ మీడియా,జులై21,హైదరాబాద్ బ్యూరో :**
వర్షాలు కురుస్తున్న వేళ పరిపాలన, జనజీవన ఇబ్బందులపై సర్కార్ దృష్టి సారించింది. వానలు, సీజనల్ వ్యాధులు, నీళ్లను ఒడిసిపట్టుకోని అవసరం మేర వినియోగించుకోవడం, యూరియా నిల్వలు, రేషన్ కార్డుల పంపిణీపై కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.



**నిర్లక్ష్యంగా ఉండే అధికారులపై చర్యలు**

భారీ వర్షాలపై 3 గంటల ముందే ప్రజలను అప్రమత్తం చేయాలి అధికారులను ఆదేశించారు. నిర్లక్ష్యంగా ఉంటే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చించారు. నీళ్ల నిల్వ ఉండే ప్రాంతాల్లో అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షం పడేటప్పుడు బయట ఉంటే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**బయట నోటీస్ బోర్డు పెట్టాలి**

సాగు పనులు జోరుగా సాగుతున్న వేళ నీటి నిర్వహణతో పాటు ఎరువుల అంశంలోనూ చర్యలు తీసుకోవాలని సీఎం కలెక్టర్లకు ఆదేశించారు. సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయన్న రేవంత్ కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని వివరించారు. ఫర్టిలైజర్ షాపులన్నింటి ముందు స్టాక్ వివరాలు తప్పనిసరిగా బోర్డుపై డిస్‌ప్లే చేయాలని ఆదేశించారు. సబ్సిడీ ఎరువులను ఇతర అవసరాలు మళ్లిస్తూ రైతులకు నష్టం చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించొద్దని సీఎం స్పష్టం చేశారు. యూరియా అక్రమాలపై ఫిర్యాదు చేసేలా టోల్‌ఫ్రీ నెంబర్‌ను పబ్లిక్ ప్లేస్‌లలో పెట్టాలని సూచించారు.

**3.10కోట్ల మంది రేషన్ ఉపయోగించుకుంటున్నారు**

రాష్ట్రంలో రేషన్ కార్డు కింద సన్నబియ్యం ఇవ్వడం వల్లనే రేషన్‌కార్డుల డిమాండ్ పెరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇప్పటివరకు 7లక్షలకు పైగా కొత్త రేషన్?కార్డులు ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో 96.95లక్షల రేషన్? కార్డులు ఉన్నాయని పేర్కొన్నారు. 3.10కోట్ల మంది రేషన్ ఉపయోగించుకుంటున్నారని వివరించారు.

ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు రేషన్ కార్డుల పంపిణీ చేయాలని ఆదేశించారు. రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు, ఇన్‌చార్జి మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొనాలని చెప్పారు. అన్ని మండల కేంద్రాల్లో రేషన్? కార్డుల పంపిణీ జరగాన్నారు. రేషన్?కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ ఆందోళన అవసరం లేదని తెలిపారు.భారీ వర్షాల దృష్ట్యాలతో హైదరాబాద్‌లో 150 బృందాలను ఏర్పాటు చేసినట్లు సీఎం తెలిపారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా ముందుగానే టీమ్‌లను పంపిస్తున్నామని చెప్పారు. జిల్లాల్లో పిడుగుపాటుతో జరిగే నష్టాల వివరాలను నమోదు చేయాలని అధికారులను సూచించారు. గిరిజనులు అంటువ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పీహెచ్?సీ. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు అందుబాటులో ఉండాలని చెప్పారు. పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

**ఏటీసీల అభివృద్ధి పనులు**

పరిశ్రమలకు అనుగుణంగా కోర్సులు, శిక్షణ ఇవ్వాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సచివాలయంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్(ఏటీసీ), తెలంగాణ రైజింగ్-2047పై సీఎం మాట్లాడారు. ఏటీసీల అభివృద్ధి, పనుల్లో పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా ఏటీసీల అభివృద్ధి పనులు పూర్తవ్వాలన్నారు. ఈ పనులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని చెప్పారు.మూడు దశల్లో 111 ఏటీసీలను అభివృద్ధి చేయనున్నట్లు సీఎంకు అధికారులు తెలిపారు. ఫేజ్-1లో 25, ఫేజ్-2లో 40, ఫేజ్-3లో 46 ఏటీసీలను అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. ఇప్పటివరకు 49 అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఏటీసీల పూర్తికి అవసరమైతే నైపుణ్యం ఉన్న సంస్థల సహకారం తీసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. ఏటీసీల్లో ఫార్మా, బయోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ కోర్సులు నిర్వహించాలన్నారు. జీనోమ్ వ్యాలీలో మోడల్ ఏటీసీని ఏర్పాటు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. స్థలం కేటాయింపు, అధునాతన సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు.

**గిగ్ వర్కర్ల కోసం సంక్షేమ నిధి**

గిగ్ వర్కర్స్ ప్రతిపాదిత పాలసీని అధికారులు సీఎంకు వివరించారు. సంక్షేమబోర్డు ఏర్పాటుచేసి ప్రభుత్వం ప్రాతినిధ్యం వహించేలా ప్రతిపాదన చేసినట్లు తెలిపారు. గిగ్ కార్మికులకు సంబంధించిన పూర్తి డేటా ఆన్‌లైన్‌లో ఉండాలని సీఎం ఆదేశించారు. గిగ్ వర్కర్ల కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలన్నారు. వారికి ప్రమాద, వైద్య బీమా సౌకర్యాలు కూడా కల్పించాలని అధికారులకు చెప్పారు.




## ఉభయ సభల్లో రభస

- విపక్ష సభ్యుల డిమాండ్‌ను నెరవేర్చిన సర్కారు
- కోరుకున్నన్ని రోజులు చర్చ : రాజ్యసభ చైర్మన్

**టి మీడియా, జులై 21, ఢిల్లీబ్యూరో :**
పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో పహల్గాం ఉగ్రదాడి, 'ఆపరేషన్ సిందూర్'పై చర్చకు లోక్ సభ, రాజ్యసభలో విపక్షాలు పట్టుపట్టాయి. భారత్ - పాక్ కాల్పుల విరమణకు మధ్యవర్తిత్వం వహించానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 24 సార్లు చేసిన వ్యాఖ్యలు దేశాన్ని కించపరిచేలా ఉన్నాయని మండిపడ్డాయి. దీనిపై పార్లమెంటుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమాధానం చెప్పాలని కాంగ్రెస్ చీఫ్, రాజ్యసభ విపక్ష నేత మల్లికార్జున ఖర్గేతో పాటు ఇతర విపక్ష ఎంపీలు డిమాండ్ చేశారు. పహల్గామ్ ఉగ్రదాడి, 'ఆపరేషన్ సిందూర్'లపై చర్చ కోసం రూల్ 267 కింద వారు రాజ్యసభలో వాయిదా నోటీసులను అందించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన అంశాలపై చర్చలో పాల్గొనేందుకు నిరాకరించారు. పహల్గామ్ ఉగ్రదాడి, 'ఆపరేషన్ సిందూర్'లపై రెండు రోజుల పాటు ఉభయ సభల్లో చర్చించాలని జీరో అవర్‌లో ఖర్గే డిమాండ్ చేశారు. దీనిపై విపక్ష ఎంపీలంతా పెద్దఎత్తున నినాదాలు చేశారు. దీంతో సభ కార్యకలాపాలకు ఆటంకం కలిగింది. 12 గంటలకు రాజ్యసభలో క్వశ్చన్ అవర్ ప్రారంభం కాగానే కాంగ్రెస్ ఎంపీలు వాకౌట్ చేశారు. ఈక్రమంలో కాంగ్రెస్ చీఫ్ ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన ఉగ్రవాదులను నేటికీ గుర్తించలేదన్నారు. ఉగ్రదాడి జరిగిన రోజున (ఏప్రిల్ 22న) పహల్గాంలో భద్రతా లోపాలు ఉన్నాయని స్వయంగా జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా అంగీకరించారని ఆయన గుర్తుచేశారు. ఆ ఉగ్రదాడికి సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకోవాలని అన్ని పార్టీలు కోరుకుంటున్నాయని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన కొన్ని వివరాలను చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్), డిప్యూటీ ఆర్మీ చీఫ్, మరో సీనియర్ ఆర్మీ ఉన్నతాధికారి వెల్లడించారని ఖర్గే చెప్పారు.

**సమగ్ర చర్చకు మేం రెడీ : నడ్డా**

మరోవైపు విపక్షాల డిమాండ్?పై రాజ్యసభలో కేంద్ర మంత్రి జేపీ నడ్డా స్పందించారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన అన్ని అంశాలపై సమగ్ర చర్చకు నరేంద్ర మోదీ సారథ్యంలోని ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన వెల్లడించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి అలాంటి సైనిక

మిగతా 3లో...

## రేషన్ కార్డులు, సన్న బియ్యం దేశంలోనే రికార్డు

- జోడెడ్లగఅభివృద్ధి, సంక్షేమం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**టీ మీడియా, జులై 21 ,బోనకల్లు :**
రేషన్ కార్డు అంటేనే ఆహార భద్రత అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం మధిర నియోజకవర్గం బోనకల్లు మండల కేంద్రంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడారు.అత్యంత పేదలతో పాటు, ఆర్థికంగా వెనుకబడిన మధ్యతరగతి వర్గాలకు కూడా ఇందిరమ్మ ప్రభుత్వంలో రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 1.15 లక్షల కుటుంబాలు ఉండగా 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వడమే కాదు, సన్న బియ్యం కూడా ప్రజా ప్రభుత్వంలో పంపిణీ జరుగుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి నెలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం భారతదేశ చరిత్రలో నే ఒక రికార్డు అని అన్నారు. లబ్ధిదారుల సంఖ్య రీత్యా చూసినా, సన్న బియ్యం వారీగా చూసిన ఈ దేశంలో ఆహార భద్రత విషయంలో తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్ గా నిలిచిందని తెలిపారు. కొత్తగా పెళ్లి అయిన వాళ్ళ గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు పేరు నమోదు, కుటుంబ సభ్యుల పేర్లు చేర్పులు, మార్పుల కోసం గత పది సంవత్సరాలు కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూసిన ఫలితం కనిపించలేదని తెలిపారు. ఒక మధిర నియోజకవర్గంలోనే కొత్తగా 13,767 మంది లబ్ధిదారులకు ఒకేరోజు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం సంతోషించదగిన అంశం అన్నారు. రేషన్ కార్డులో జారీ అనేది ఉమ్మడి రాష్ట్రంలో నిరంతర ప్రక్రియ కాగా ప్రతి సంవత్సరాలు పరిపాలించిన వారు ఈ విషయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలు పెట్టామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద పది లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు అందుబాటులోకి వచ్చిందని వివరించారు. ఇటీవలే తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతులకు రైతుబంధు పథకం ద్వారా పెట్టుబడి సాయం కింద రైతుల ఖాతాల్లో జమ చేశాం అని అన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల వ్యవధిలోనే రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ కింద 21 వేల కోట్లు రైతుల పక్షాన బ్యాంకులకు చెల్లించామని వివరించారు. కేవలం సంక్షేమ కార్యక్రమాలే కాదు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జోడేట్ల మాదిరిగా పరుగులు పెడుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి ఆర్ అండ్ బి శాఖ ద్వారా 20వేల కోట్లతో పనులు చేపట్టామని, విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ అందుబాటులోకి తీసుకువస్తున్నామని వివరించారు.



## ఇండియా గొప్పతనాన్ని ప్రపంచం చూసింది

- ప్రధాని నరేంద్ర మోదీ

**టి మీడియా, జులై 21, ఢిల్లీబ్యూరో:**
దేశవ్యాప్తంగా వర్షాలు సమృద్ధిగా పడుతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల ప్రారంభం సందర్భంగా ఆయన మాట్లాడారు. వర్షాకాల సమావేశాలు ఫలప్రదంగా జరగాలని ఆకాంక్షించారు. దేశ ప్రగతి కోసం అందరూ కలిసి నడవాల్సిన సమయమిదంటూ అభిప్రాయపడ్డారు. శుభాంశు శుక్లా రోదసి యాత్ర, ఆపరేషన్ సిందూర్ గురించి ప్రధాని ప్రస్తావించారు.

**ఎవరిని కలిసినా మేడిన్ ఇండియా ఆయుధాల గురించే!**

ఆపరేషన్ సిందూర్‌లో మన దేశ సైనికుల సత్తా చూశామని, అందులో వందశాతం లక్ష్యాలను సాధించామని మోదీ తెలిపారు. కచ్చితమైన లక్ష్యంతో కేవలం 22 నిమిషాల్లోనే ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశామని అన్నారు. ఆ ఆపరేషన్‌తో మేడిన్ ఇండియా సైనిక సామర్థ్యం, గొప్పతనం ఏంటో ప్రపంచం చూసిందని వ్యాఖ్యానించారు. తాను ఎవరిని కలిసినా మేడిన్ ఇండియా ఆయుధాల గురించే మాట్లాడుతున్నారని చెప్పారు.



**అందరూ కలిసి నడవాల్సిన సమయమిది!**

మన ఆయుధాలపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి పెరుగుతోందని, అందుకే దేశ ప్రగతి కోసం అందరూ కలిసి నడవాల్సిన సమయమిదని తెలిపారు. ఉగ్రవాదం, నక్సలిజాన్ని తుదముట్టించేందుకు చర్యలు తీసుకుంటున్నామని. మావోయిస్టు ప్రభావిత జిల్లాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయిని మోదీ వెల్లడించారు. అయితే ఆపరేషన్ సిందూర్‌పై మన ఎంపీలు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో పర్యటించి వివరించారని ప్రధాని గుర్తు చేశారు.

**ఐక్యత చాలా అవసరం!**

దాయాది దేశం పాల్పడిన దుష్ట చర్యలను అంతర్జాతీయ సమాజం ముందు ఎండగట్టారని తెలిపారు. తుపాకులు, బాంబుల ముందు మన రాజ్యాంగం బలంగా నిలబడిందని వ్యాఖ్యానించారు. అందుకే పార్లమెంట్ సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్ విజయాన్ని వేడుక చేసుకోవాలని పిలుపునిచ్చారు. దేశ ప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో ఐక్యత చాలా అవసరమని అన్నారు. ఎంపీలు, రాజకీయ పార్టీలకు పిలుపునిచ్చారు.

**దేశానికి చాలా గర్వకారణం!**

మరోవైపు, పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు దేశానికి చాలా గర్వకారణంగా నిలవబోతున్నాయని మోదీ తెలిపారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో మన మువ్వన్నెల జెండా ఎగరడం దేశ ప్రజలందరికీ గర్వకారణమని చెప్పారు. ముఖ్యంగా అంతరిక్ష యాత్రలో ఇదో ప్రేరణ అని, ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తుందిని మోదీ ప్రశంసించారు. దేశవ్యాప్తంగా వర్షాలు బాగా కురుస్తుండడం వల్ల, ఇది రైతులకు లాభదాయకమని చెప్పారు.

## కేరళ మాజీ సీఎం అచ్యుతానందన్ కన్నుమూత

**టీ మీడియా, జులై 21 ,ఢిల్లీ బ్యూరో :**
కేరళ మాజీ ముఖ్యమంత్రి, కమ్యూనిస్టు కురు వృద్ధుడు వి.ఎస్. అచ్యుతానందన్ కన్నుమూశారు. గతనెల గుండెపోటుతో ఆస్పత్రిలో చేరిన అచ్యుతానందన్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో సోమవారం తుదిశ్వాస విడిచారు. 101 ఏళ్ల వయసున్న అచ్యుతానందన్, 2006 నుంచి 2011 వరకు కేరళ సీఎంగా పనిచేశారు. 1923 అక్టోబర్ 20న కేరళలో జన్మించిన అచ్యుతానందన్ ఏడుసార్లు ఆ రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికయ్యారు. మూడుసార్లు కేరళ విపక్షనేతగా వ్యవహరించారు. అవిభక్త వామపక్ష పార్టీలో చీలిక తర్వాత సీపీఎంను స్థాపించిన వ్యక్తుల్లో అచ్యుతానందన్ కూడా ఒకరు. కేరళ రాజకీయ చరిత్రలో కీలక నేత అయిన అచ్యుతానందన్ దేశంలో అత్యంత గౌరవనీయ కమ్యూనిస్టు నేతల్లో ఒకరిగా పేరుగాంచారు. కార్మికుల హక్కులు, భూ సంస్కరణలు, సామాజిక న్యాయం కోసం ఆయన ఎంతో కృషి చేశారు. లెనిన్, స్టాలిన్, మావోల జీవితాలతో పాటు ప్రపంచ కమ్యూనిస్టు చరిత్రలో అనేక కీలకఘట్టాలను చూసిన అత్యంత అరుదైన నేత.



## పార్లమెంట్‌లో మాట్లాడే అవకాశం ఇవ్వట్లేదు

**అధికార పక్షంపై రాహుల్‌గాంధీ ఫైర్**

**టీ మీడియా, జులై 21 ,ఢిల్లీ బ్యూరో:**
పార్లమెంటు సమావేశాల సందర్భంగా అధికార పక్షంపై కాంగ్రెస్? ప్రతిపక్షనేత రాహుల్? గాంధీ విమర్శలు గుప్పించారు. లోక్?సభ సమావేశాల్లో తనకు మాట్లాడే అవకాశం కల్పించలేదని మండిపడ్డారు. పార్లమెంట్ సమావేశాల్లో అధికారపక్ష సభ్యులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేంద్ర మంత్రులకు మాట్లాడే అవకాశం కల్పించారని, తనను మాత్రం మాట్లాడనివ్వలేదని ఆయన ఆరోపించారు. సభ వాయిదా పడిన అనంతరం పార్లమెంట్? ఆవరణలో రాహుల్? గాంధీ మీడియాతో మాట్లాడారు.సభలో రక్షణ మంత్రిని మాట్లాడేందుకు అనుమతించారు. కానీ ప్రతిపక్ష నాయకుడినైన నన్ను, ఇతర సభ్యులను మాట్లాడేందుకు అనుమతి ఇవ్వలేదు. ఇదో కొత్త తరహా విధానం. ప్రభుత్వం తరఫున ఉన్న వాళ్లను మాట్లాడేందుకు అనుమతిచ్చినపుడు మాకు కూడా అవకాశం ఇవ్వడం సంప్రదాయం' అని రాహుల్? గాంధీ అన్నారు. అంతకు ముందు లోక్?సభలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్?నాథ్? సింగ్?, ఏ అంశమైనా చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా పార్లమెంటు సమావేశాల్లో ప్రస్తావించాల్సిన ఎనిమిది కీలక అంశాల గురించి కాంగ్రెస్?, ఇండియా కూటమిలోని ఇతర పార్టీలు గుర్తించాయి. వీటిలో పహల్గాం, బిహార్? ఓటర్ల జాబితాలతో సహా ఇతర అంశాలను లేవనెత్తాయి. సమావేశం జరుగుతుండగా తమ డిమాండ్లపై ప్రతిపక్ష పార్టీలు నినాదాలు చేయడంతో సభను కొద్దిసేపు వాయిదా వేశారు. మరోవైపు ఆపరేషన్? సిందూర్?పై చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి కిరణ్? రిజిజు చేసిన వ్యాఖ్యలను ప్రియాంక గాంధీ ప్రస్తావించారు. చర్చలకు సిద్ధంగా ఉన్నప్పుడు ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని ఆమె అన్నారు.




**నిబంధనలను పాటించాలి**

పార్లమెంట్‌కు సంబంధించి ప్రత్యేక నియమ, నిబంధనలు ఉన్నాయని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. పార్లమెంట్?ను 'వ్యక్తిగత డ్రాయింగ్? రూమ్'గా పరిగణించవద్దని? విమర్శించారు. ప్రతి ఒక్కరూ సభ నియమనిబంధనలను పాటించాలని మంత్రి పేర్కొన్నారు. రాహుల్? గాంధీ, ప్రియాంక గాంధీలు చర్చల నుంచి పారిపోతున్నారని ఆయన ఆరోపించారు. పాకిస్థాన్?కు మద్దతు ఇవ్వడంలో వారు ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్నారు. అందుకే పార్లమెంట్?లో బాధ్యతాయుతంగా మాట్లాడటానికి వారు ఇష్టపడడంలేదని ఆయన తెలిపారు. మధ్యాహ్నం 02:30 గంటలకు బిజినెస్? అడ్వైజరీ కమిటీ సమావేశం జరగుతుందని మరో కేంద్రమంత్రి కిరణ్? రిజిజు తెలిపారు. కానీ వర్షాకాల సమావేశాల్లో మొదటి రోజే విపక్షాలు నిరసనలు తెలపడం సరికాదని మంత్రి అన్నారు.

## ఈ పల్లెల్లో పని చేయలేం

విద్యుత్ కేంద్రాలు, బొగ్గు గనుల ఉద్యోగులు

ప్రజా ప్రతినిధులతో పైరవీలు

3లో....



## 24న మంచుకొండ లిఫ్ట్ ట్రయిల్ రన్

- నేషనల్ హైవేలో విద్యుత్ లైన్లు మార్పు
- అర్బన్ పార్కులో సాగునీటి పైప్ లైన్ వేయాలి
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

2లో....

# అమ్మా నాన్న పిలుపు కోసం

- వేల సంఖ్యలో దరఖాస్తులు
- వందల్లో చిన్నారులు

**టి మీడియా, జులై 21, హైదరాబాద్ బ్యూరో:**
'అమ్మా నాన్నా' అనే పిలుపు కోసం పిల్లల దత్తత కోసం దరఖాస్తు చేసుకున్న వారు వేల సంఖ్యలో ఎదురుచూస్తున్నారు. దేశవ్యాప్తంగా వీరు వేలల్లో ఉండగా దత్తతకు అర్హులైన పిల్లలు వందల్లోనే ఉన్నారు. అలాగే మరోవైపు చట్టబద్ధమైన దత్తత గురించి తెలియక కొందరు దళారుల చేతుల్లో మోసపోతున్న ఘటనలు తరచుగా పెరుగుతున్నారు. దంపతుల వయసు, వైవాహిక బంధం ఆధారంగా చిన్నారులను దత్తతకు ఇస్తారు. దత్తతకు కనీసం రెండేళ్లపాటు ఎలాంటి గొడవలు లేకుండా సాఫీగా జీవిస్తున్నావారే అర్హులు. రెండేళ్లలోపు ఉన్న పిల్లల్ని దత్తత తీసుకోవాలంటే దంపతులిద్దరి వయసు కలిపి 85 ఏళ్లు, సింగిల్? పేరెంట్? అయితే మహిళలు మాత్రమే అర్హులు కాగా వారికి 40 ఏళ్లకు మించకూడదు. కేంద్రీయ దత్తత ఏజెన్సీ (కారా) గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా 2,690 మంది చిన్నారులు సంరక్షణ గృహాల్లో ఉన్నారు. వీరిలో 967 మంది సాధారణ 1,723 మంది దివ్యాంగ పిల్లలున్నారు. వారిలో దత్తత కోరుకుంటున్నవారు 34,009 మంది ఉన్నారు. దేశవ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న వారిలో భారతీయులు 33,123 కాగా మిగతావారంతా



ఎన్నారైలు, విదేశీ భారతపౌరులు, విదేశీయులున్నారు.

**ప్రభుత్వ లక్ష్యం** : తెలంగాణ రాష్ట్రం నుంచి 2024-25లో 267 మంది చిన్నారులు దత్తతకు వెళ్లారు. వీరిలో దేశీయంగా తీసుకునే దత్తత కోసం 250 మంది, విదేశాల దత్తత కోసం 17 మంది ఉన్నారు. గత ఏడాదిలో తొలిసారిగా దత్తతల్లో బాలుర సంఖ్య పెరిగింది. 2025-26లో మొత్తం 300 మంది చిన్నారుల్ని దత్తతకు పంపించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం 200 మంది వరకు పిల్లలు ఆశ్రయం పొందుతున్నారు. దాదాపు 2 వేల మంది దత్తత కోసం దరఖాస్తుదారులు ఎదురుచూస్తున్నట్లు శిశు సంక్షేమవర్గాలు వెల్లడించాయి.

**పెరుగుతున్న మగపిల్లల సంఖ్య**

రాష్ట్రంలో చిన్నారుల దత్తతలో మగపిల్లల సంఖ్య గణనీయంగా పెరిగింది. పలువురు మాతృమూర్తులు అసహాయ పరిస్థితులు, పేదరికం, గృహహింస ఇలా పలు కారణాలతో పుట్టిన పిల్లలను వెంటనే కాదనుకుంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో సామాజిక రుగ్మతలు, దురాచారాలతో చెడు అలవాట్ల కారణంగా అడపిల్లలు పుట్టుగానే తీసుకువచ్చి శిశుసంక్షేమ శాఖలు ఏర్పాటు చేసిన ఊయలల్లో వదిలేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం శిశువిహార్?తో సహా 13 శిశుగృహాల్లో మొత్తం 305 మంది పిల్లలు దత్తతకు సిద్ధంగా ఉన్నారు.

**దత్తత ఇలా** : స్పెషలైజ్డ్ అడాప్షన్ ఏజెన్సీ ద్వారా సంతానం లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత కోసం అప్లై చేసుకోవాలి. దీనిలో నమోదు చేసుకున్న వారికి సీనియారిటీ ప్రకారం దత్తతకు అనుమతిస్తున్నారు. ఇతర మార్గాల చిన్నారులను తెచ్చుకుని పెంచుకోవడం చట్టరీత్యా నేరం.

**వివరాలిలా** : గత సంవత్సరం 2023-24లో దత్తతల్లో మొత్తం 70 మంది మగపిల్లలు ఉంటే ఈ ఏడాదిలో సంఖ్య 112కి చేరింది.

2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రం నుంచి దత్తత కింద మొత్తం 267 మంది చిన్నారులు వెళ్లారు. బాలికలు మొత్తం 155 మంది ఉన్నారు. ఇందులో 10 మంది విదేశాలకు చెందిన దంపతులకు చేరారు. దేశవ్యాప్తంగా జరిగని దత్తతల్లో తెలంగాణ 5వ స్థానంలో నిలిచింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరంలో కనీసం 300 మంది చిన్నారుల్ని దత్తత ఇచ్చి వారి జీవితాల మార్పే లక్ష్యంగా పెట్టుకుంది. శిశు సంక్షేమ శాఖ అధికారులు అనాథ పిల్లలను చేరదీసి పిల్లల సంరక్షణ కమిటీ(సీడబ్ల్యూసీ) ఆమోదంతో చట్టబద్ధంగా దత్తతకు అర్హులుగా మారుస్తున్నారు.

# 24న మంచుకొండ లిఫ్ట్ ట్రయిల్ రన్

- నేషనల్ హైవేలో విద్యుత్ లైన్లు మార్పు
- అర్బన్ పార్కులో సాగునీటి పైప్ లైన్ వేయాలి
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**టీ మీడియా, జులై 21 ,ఖమ్మం:**



రఘునాధపాలెం మండలంలోని చెరువులన్నింటిని ఈనెల 24వ తేదీ న ట్రయల్ రన్ వేసి చెరువులు నీటితో నింపే లా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పెండింగ్లో ఉన్న పనులన్నీటిని సత్వరమే పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద సబ్ స్టేషన్ నిర్మాణం కోసం యన్.పి.డి.సి.యల్ సిఎండి వరుణ్ రెడ్డి తో మాట్లాడి తక్షణమే టెండర్లు పిలిచి పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు. ఇరిగేషన్ అడ్వైజర్ శ్రీ పెంటా రెడ్డి తో మాట్లాడి ఈనెల 24వ తారీఖున ట్రయిల్ రన్ నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే పై కోడుమూరు గ్రామం వద్ద ఉన్న హై టెన్షన్ లైన్ ను తక్షణమే మార్చేలా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో డైరెక్టర్ లతా వినోదకు సూచించారు. నేషనల్ హైవే మరియు ట్రాన్స్కో అధికారులు సమన్వయం చేసుకొని పనులు పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఇదిలా ఉండగా వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో వన్యప్రాణులకు త్రాగు నీరు మరియు నర్సరీ మొక్కలకు నీటిని అందించేందుకు కొదమూరు లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి వెలుగుమట్ల అర్బన్ పార్క్ వరకు పైప్ లైన్లు వేసేలా చర్యలు తీసుకోవాలని. ఆ డిజైన్లను డీఎఫ్ఓ తో సమన్వయం చేసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు సూచనలు చేశారు. ఖమ్మం నగర సుందరీకరణ కోసం రహదారులను విస్తరించాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. వ్యవసాయ మార్కెట్ యార్డు చుట్టూ రహదారుల విస్తరణను వ్యక్తిగతంగా పరిశీలించి ఎవరినైనా గృహాలు కోల్పోతే వారికి డబల్ బెడ్రూం ఇల్లులు కానీ ఇందిరమ్మ ఇల్లు కానీ కేటాయించాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. అదేవిధంగా మాస్టర్ ప్లాన్ ను సత్వరమే ఆమోదం పొందేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

# జ్యుయలరీ దుకాణంలో భారీ చోరీ

**టి మీడియా, జూలై 21,సూర్యాపేట:**



సూర్యాపేట ఎంజీ రోడ్డులోని శ్రీసాయి సంతోషి జ్యూయలరీ దుకాణంలో భారీ చోరీ కలకలం రేపింది. పక్కా ప్రణాళిక ప్రకారం దుండగులు దుకాణం వెనుక వైపు ఉన్న గోడకి రంధ్రం వేసి గ్యాస్ కట్టర్తో షట్టర్ కట్ చేసి షాప్ లోపలికి ప్రవేశించారు. ముఖానికి మాస్కులు వేసుకొని సీసీ కెమెరాలపై క్లాత్ వేశారు. సుమారు 18 కిలోల బంగారం, రూ.22 లక్షల నగదు అపహరణకు గురైందని దుకాణం యజమాని కిశోర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గోడకి రంధ్రం చేసి, గ్యాస్ కట్టర్?తో : సూర్యాపేటలో చోరీ జరిగిన సాయి సంతోషి జ్యుయలర్? దుకాణాన్ని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నర్సింహ పరిశీలించారు. దుండగులు రెక్కీ నిర్వహించి పథకం ప్రకారమే దుకాణం వెనుక వైపు ఉన్న గోడకి రంధ్రం చేసి గ్యాస్ కట్టర్?తో షెటర్?ను కట్ చేసి షాప్? లోపలికి ప్రవేశించారని తెలిపారు. ఫేస్? మాస్కులు వేసుకొని తెలివిగా సీసీ కెమెరాలపై క్లాత్ వేశారని చెప్పారు. దుండగులు కోసం మొత్తం 5 బృందాలు ఏర్పాటు చేసి ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. నిందితులు జ్యూవెలరీ దుకాణానికి వెనక సైడ్? ఉన్న గోడకు రంధ్రం చేసిన తర్వాత అక్కడున్నటువంటి షెటర్?ను గ్యాస్? కట్టర్?తో కట్?చేసి లోపల ఉన్నటువంటి విలువైన ఆభరణాలు, నగదు ఇతర వస్తువులను ఎత్తుకెళ్లారు. ఇదంతా సీన్?ను పరిశీలిస్తే అర్థం అవుతుంది. దీనికి సంబంధించి ప్రత్యేకంగా 5 బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో ఈ తరహా నేరాలకు పాల్పడ్డ నేరస్థులు, ముఠాలు రాష్ట్రంలో ఇలాంటి కేసుల్లో ఎవరైనా అరెస్టు అయ్యారా? అనే కోణంలో వివరాలను సేకరిస్తున్నాం. ఈ కేసును వీలైనంత త్వరగా ఛేదించే దిశగా ప్రయత్నం చేస్తున్నాం(కె. నర్సింహ, సూర్యాపేట ఎస్పీ)ఇన్నీ రోజులుగా చేస్తున్న వ్యాపారాన్ని ఒక్క చోరీతో దొంగలు కూల్చివేయడంతో ఆ యజమాని కన్నీటి పర్యంతమయ్యారు. ఎంతో బాధగా ఉందని తెలిపారు. పోలీసులు ఎలాగైనా దొంగలను పట్టుకోవాలని, వారిని కఠినంగా శిక్షించాలని వారు వేడుకున్నారు. గతంలో ఎన్నడూ ఇలా జరగలేదని తెలిపారు. చోరీ అయిన సోమ్ము దాదాపు రూ.20 కోట్లపైనే ఉంటుందన్నారు. సూర్యాపేట చరిత్రలో ఇది అతిపెద్ద దొంగతనంగా స్థానికులు చెబుతున్నారు.

# వాటర్ ట్యాంక్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**టి మీడియా, జూలై 21,దుమ్ముగూడెం:**



దుమ్ముగూడెం మండలం, చిన్నబండిరేవు గ్రామంలో మరియు లక్ష్మీ నగరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసే వాటర్ ట్యాంక్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ శ్రేణులకు స్వాగతం

- హామీలు,గ్యారంటీల పై ధ్వజమెత్తిన మహిళలు

**టీ మీడియా, జులై 21, వనపర్తి బ్యూరో :**



సోమవారం 15వార్డులో మారెమ్మ కుంట,మొల్లగేరి,కమాన్, బ్రాహ్మణ వీధిలో పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ బండారు.కృష్ణ ఆధ్వర్యములో బి.ఆర్.ఎస్ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు..వార్డులో ఉన్న పురాతన మారెమ్మ దేవరగుడి పునరుద్ధరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,నందిమల్ల అశోక్ మాట్లాడుతూ అజాత శత్రువు, అందరివాడు పలుస.రమేష్ గౌడ్ ఆయన అనుచరుడు బండారు.కృష్ణ ఈ వార్డు నుండి అప్రతిహతంగా విజయ దుందుభి మోగిస్తున్నారు. ఇదే ఒరవడిని కొనసాగించి మరోసారి బి.ఆర్.ఎస్ జెండా ఎగురవేయాలని కోరారు. కార్యక్రమములో పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం.పరంజ్యోతి,నాగన్న యాదవ్,ఉంగ్లం. తిరుమల్, గులాం ఖాదర్ ఖాన్, స్టార్. రహీమ్,ఇమ్రాన్ ,నందిమల్ల. రమేష్, గొర్ల.బాలయ్య,మురళీ సాగర్, జానం పేట.శ్రీను,డాక్టర్.డ్యానియల్,ఏ.కె.పాషా,నందిమల్ల.సుబ్బు, ముని కుమార్, మంద.రాము, అనపటి.రాము, ఎం.డి. మహబూబ్,బాలరాజు, ఖాదర్య, వార్డు నాయకులు మున్నూరు. సురేందర్, ముంత.మన్యం, అభిషేక్, సూర్యకుమార్, ఇంతియాజ్, రవికుమార్, భరత్ కుమార్, రాంచందర్, మహేష్, ఇలియాస్, ఖాదర్,యాదగిరి, వినయ్ కుమార్, శివకుమార్,తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక

- ఆహ్వానించిన ఉపముఖ్యమంత్రి భట్టి

**టీ మీడియా,జులై21, సింగరేణి (కారేపల్లి) :**
కారేపల్లి మండలంలో బీఆర్ఎస్కు గట్టి దెబ్బతగిలింది. ఎర్రబోడు, మాణిక్యారం, దుబ్బతండా గ్రామపంచాయతీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్కు గుడ్బై చెప్పి కాంగ్రెస్కు జై కొట్టారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్కు చెందిన మాజీ రైతు బంధు గ్రామ అధ్యక్షులు అడప పుల్లారావు, మాజీ సర్పంచ్‌లు భూక్యా రంగారావు, అంగోత్ మత్రు, నాయకులు అంగోత్ శంకర్ లు బోనకల్ మండల ముష్టికుంట విచ్చేసిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను కలిశారు. భట్టి సమక్షంలో వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఉపముఖ్యమంత్రి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ కార్యకర్తలుగా పేదల అభ్యున్నతికి పాటుపడాలని, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పేదలకు అందేలా చూడాలని ఈసందర్భంగా ఉపముఖ్యమంత్రి నూతన కార్యకర్తలకు సూచించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, నర్సింగ్ శ్రీనివాసరావు, బానోత్ దేవ్లానాయక్, పెద్దబోయిన ఉమాశంకర్, అడ్డగోడ ఐలయ్య, మర్సకట్ల రోషయ్య, కడియాల సుధాకర్, కుర్సంసత్యనారాయణ,చాగంటి వెంకటేశ్వర్లు, ఎండీ.హనీఫ్, వాంకుడోత్ కృష్ణ, సట్టు వీరభద్రం పాల్గొన్నారు.

# విమర్శలు మానుకొని అభివృద్ధికి సహకరించాలి

- జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్

**టీ మీడియా, జులై 21, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ సోమవారం విలేకరుల సమక్షంలో మాట్లాడుతూగత టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏ ఒక్క కుటుంబానికి రేషన్ కార్డు ఇవ్వకుండా కాలం గడిపిందని కానీ నేడు ప్రజా ప్రభుత్వం ఒక్క వనపర్తి జిల్లా లోనే 36,323 కుటుంబాలకు రేషన్ కార్డు ఇచ్చి అండగా నిలబడిందని అన్నారు. పది సంవత్సరాల కాలంలో రైతు రుణమాఫీ చేయకుండా కాలం గడుపుతే సీఎం రేవంత్ రెడ్డి రైతులను ఆదుకోవాలని మేనిఫెస్టో లో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ ప్రకారం జిల్లా వ్యాప్తంగా 61,687 రైతులకు 49,11,43,107 కోట్ల రూపాయలను రుణమాఫీ చేశారని అన్నారు. రైతు భరోసా కింద 175869 రైతులకు 205 కోట్లు ఇచ్చి పంటల పెట్టుబడికి సహాయంగా నిలిచామని అన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న కృష్ణానది , గోదావరి నీళ్ళు వాట కోసం నోరు మెదపని నాయకులు రేవంత్ రెడ్డిపై విమర్శలు చేయడం మంచిది కాదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిన ప్రకారం 500/-రూపాయలకి గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించామని, గృహజ్యోతి పథకం ద్వారా 200యూనిట్ల కరెంటును ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో వరి పండించిన రైతు నుంచి ప్రతి గింజ రాష్ట్ర ప్రభుత్వమే కొంటూ సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా సన్నబియ్యం ఇస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ప్రతి పల్లెలో ఇందిరమ్మ ఇల్లు ఉండాలని ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో బతకాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను ఇస్తున్నామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరుని చేయాలని లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం వారికి సోలార్ ప్లాంట్లను, పెట్రోల్ బంక్ లను, ఆర్టీసీ బస్సుల ఓనర్లను చేసి వారి అభివృద్ధికి సహకరిస్తుందని అన్నారు. దేశంలోనే మొట్టమొదటిగా కుల గణన చేసిన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని అన్నారు. వచ్చే స్థానిక ఎలక్షన్లో 42 శాతం బీసీలకు సీట్లు కేటాయిస్తున్నామని తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు విమర్శలు మానుకొని అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈనెల 25న న్యూఢిల్లీ తల్క టోరా స్టేడియంలో భాగీ దారీ న్యాయ సమ్మేళనం కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తుందని అందులో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వివిధ రాష్ట్రాల ఓ బి సి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని, కావున వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నుంచి బీసీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, వనపర్తి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సమద్ మియా, వనపర్తి జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు జానకి రాములు,వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్, చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాబా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోళ్ల వెంకటేష్, జానంపేట నాగరాజు, మన్యం సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

# మార్నింగ్ వాక్‌కు దయానంద్ మద్దతు

**టీ మీడియా, జులై 21, వనపర్తి బ్యూరో :**



వనపర్తి పట్టణంలో బీసీ పొలిటికల్ జాక్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ చేపట్టిన మార్నింగ్ వాక్ కి దయానంద్ ముదిరాజ్ మద్దతు తెలిపారు. సోమవారం వనపర్తి పట్టణంలో జమ్మి చెట్టు నుంచి ప్రారంభమైన ఈ మార్నింగ్ వాక్ లో అనేక మైనటువంటి పట్టణ ప్రజా సమస్యలను మార్నింగ్ వాటిలో తెలుసు కోవడం జరిగింది. ర కూడలి అయినటువంటి గాంధీ చౌక్ లో బస్ షెల్టర్ లేకపోవడం, వాష్ రూమ్ టాయిలెట్స్ లేకపోవడం వల్ల ప్రజలు అధిక మొత్తంలో ఇబ్బంది పడుతున్నారు. కందకం కోట్ల రూపాయల ఆర్థిక వ్యయంతో వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని మార్కెట్ ను కందకంలో నిర్మించారు ,రోడ్ల నిర్మాణం చేపట్టారు గాని రోడ్డుకు విరువైపున డ్రైనేజీలు వ్యవస్థను పాలకులు నిర్మించలేకపోయారని ప్రజలు స్థానికులు వాపోయారు. టౌన్ పోలీస్ స్టేషన్ ముందు రోడ్డు నిర్మాణం పూర్తి స్థాయిలో చేపట్టి పాత బస్టాండ్ వాడుకలో తీసుకురావాలి. రాష్ట్ర హాకీ అకాడమీ క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లు అందించాలి. వనపర్తి పట్టణంలో ఆస్ట్రో హాకీ టర్ఫ్ మైదానం ఏర్పాటు దిశగా షాట్స్ చైర్మన్ , క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి చర్యలు చేపట్టాలని కోరారు. తక్షణమే వనపర్తి ఇండోర్ స్టేడియం లో కి హాకీ అకాడమీ గా మార్చి వాడుకలకు తీసుకురావాలని అధికారులు ఇండోర్ స్టేడియం హాకీ క్రీడాకారుల సమస్యల పై స్పోర్ట్స్ అభివృద్ధి పై దృష్టి సారించాలనీ బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ, వహీద్, నరసింహ,. 8వార్డు బుడగ జంగాల కాలనీ లో మంచి నీటి సమస్య తో కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని కాలనీ వాసులను కలసి వారి సమస్య ను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో అనేక సమస్యలో మంచినీటి సమస్య ప్రధానం. కాలనీ వాటర్ లైన్ మెన్ నగదు రూపకంగా వసూలు కు పాల్పడుతూ డబ్బులు ఇచ్చినవారికి ప్రశ్నించిన వారికే త్రాగు నీటిని విడుదల చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా దయానంద్ ముదిరాజ్ వనపర్తి మున్సిపల్ కమిషనర్ కి చరవాణి ద్వారా సమాచారం అందజేశారు. కాలనీ ప్రజలు 5నుంచి 10 రోజులు నీళ్లు రావడం లేదని వాపోతున్న ఫీల్డ్ అధికారులు ఏం చేస్తున్నారనీ ప్రశ్నించారు.

# అమ్మవారిని దర్శించుకున్న సతీష్ యాదవ్

**టీ మీడియా, జులై 21, వనపర్తి బ్యూరో :**



హైదరాబాదులో మహంకాళి బోనాల పండుగలో వనపర్తి జిల్లా అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్. బండి శివరాజ్ ముదిరాజ్ ఫ్యామిలీ పిలుపు మేరకు హైదరాబాదులోని లింగంపల్లి మహంకాళి బోనాల పండుగకు అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని పూజించడం జరిగింది. మహంకాళి బోనాలలో చివరి రోజు అయిన సోమవారం బండి శివరాజ్ ముదిరాజ్ ఫ్యామిలీ పిలుపుమేరకు అమ్మవారిని దర్శించుకుని పూజించడం ఎంతో సంతోషదాయకమని ప్రతి సంవత్సరం ఇలాగే అందరూ సంతోషంతో పండగల జరుపుకోవాలని రాష్ట్రమంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవారు ప్రజలకు ఏ కష్టం రాకుండా చూసుకోవాలని సతీష్ యాదవ్ తెలిపారు. ఆయన వెంట హైదరాబాద్ నగర బీసీ సంఘం నాయకుడు రాజు ముదిరాజ్, శ్రీశైలం యాదవ్, కోన హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డులు అందజేసిన తహశీల్దార్

**టీ మీడియా, జులై 21 ముదిగొండ :**



మధిర నియోజకవర్గం లో నూతనంగా మంజూరైన రేషన్ కార్డుల లబ్ధిదారులకు బోనకల్లులో పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ కార్యక్రమం అనంతరం..ముదిగొండ మండలంలోని గందసిరి గ్రామానికి చెందిన పల్లపు వెంటరావు దంపతులకు నూతన రేషన్ కార్డు అందజేసిన ముదిగొండ మండల తహశీల్దార్ సునీతా ఎలిజబెత్,రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసన్న కుమార్,గందశిరి గ్రామ శాఖ అధ్యక్షులు మల్లెల రామారావు.

# ధన్యవాదాలు తెలిపిన కాలనీ వాసులు

**టీ మీడియా, జులై 21, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా అమరచింత పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన శివ శక్తి నగర్ లో గత సంవత్సరంలోని వినాయకుడి చేతిలోని లడ్డు వేలంపాట డబ్బులను యువత అభిప్రాయం మేరకు లడ్డు వేలం డబ్బులను అందిస్తానీ ప్రముఖ సినీ నిర్మాత, ప్రముఖ చేనేత వ్యాపారస్తులు,సామాజిక సేవకులు శ్రీ మహంకాళి శ్రీనివాసులు యువతకు తెలిపారు. సోమవారం ఆ వేలం డబ్బులను 34,000 రూపాయలను అమరచింత లోని బీసీ కాలనీ శివ శక్తి నగర్ యువతకు అందించడం జరిగినది. ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ మహంకాళి శ్రీనివాసులు మా యువత పట్ల, అమరచింత పట్టణ ప్రజల పట్ల, నాయకుల పట్ల మంచి అభిప్రాయంతో ఉన్నారు. వారు నిత్యం మన ఊరి అభివృద్ధిని కోరుతూ, మన ఊరి అభివృద్ధి కొరకే మాట్లాడుతూ,ఆలోచిస్తూ ఊరి అభివృద్ధి కొరకై తన వంతు ప్రయత్నం చేస్తున్నారు. వారు ప్రస్తుతము ఏ పార్టీలో లేకుండా ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఉంటూ గతంలోనూ, ఇప్పుడు ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అలాంటి మంచి మనసున్న వారికి ఆ పరమేశ్వరుడి,వినాయకుడి ఆశీస్సులు నిత్యం ఉండాలని, రాబోయే కాలమంతా శుభమే జరగాలని కోరుతూ బీసీ కాలనీలో ఉండే శివ శక్తి నగర్ యువత అంతా కూడా సిని నిర్మాత, ప్రముఖ చేనేత వ్యాపారస్తులు,సామాజిక సేవకులు మహంకాళి శ్రీనివాసులు కి ధన్యవాదాలు తెలియజేశారు.

# గూడూరు రమణారెడ్డి కి జోహార్లు


**టీ మీడియా ,జూలై 21 ,కొణిజర్ల :**



కొణిజర్ల మండలం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు కామ్రేడ్ గూడూరు రమణారెడ్డి 54సం (సోమవారం) ఉదయం 8 గంటల సమయంలో ఖమ్మం బైపాస్ రోడ్డులో గుండెపోటుతో మరణించారు. కామ్రేడ్ రమణారెడ్డి భౌతిక కాయంపై కొణిజర్ల మండల పార్టీ నాయకత్వం పార్టీ పతాకాన్ని ఉంచి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి సంతాప తెలియజేశారు. ఈ సందర్భంగా చెరుకుమల్లి కుటుంబరావు మాట్లాడుతూ వారి మృతి కుటుంబానికి పార్టీకి తీరని లోటని. కామ్రేడ్ రమణా రెడ్డి చిన్నతనం నుండే భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) పట్ల ఆకర్షితులై విద్యార్థి దశలో ఎస్ఎఫ్ఐ లోను, యువజనుడుగా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య( డివైఎఫ్ఐ ) లో చురుకైన కార్యకర్త గా పనిచేశారు. రెడ్డిగూడెం గ్రామ శాఖకు కార్యదర్శిగా పనిచేశారు దుమ్ముగూడెం ప్రాజెక్టు సాధన కొరకు జరిగిన వెయ్యి మంది కార్యకర్తల పాదయాత్రలో కామ్రేడ్ గూడూరు రమణారెడ్డి దుమ్ముగూడెం నుంచి పాలేరు వరకు పాదయాత్ర లో పాల్గొన్నారని ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, పార్టీ మండల కమిటీ సభ్యులు బోయినపల్లి శ్రీనివాసరావు, జోనబోయిన అంజయ్య, తాతా పద్మ, కొండ వనమాల గ్రామ శాఖ కార్యదర్శి ఉప్పర్ల రమేష్ పార్టీ నాయకులు తాతా నాగేశ్వరరావు, చెరుకుమల్లి పురుషోత్తం, లింగాల దాసు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ జిల్లా సమితి సభ్యులుగా మండల నేతలు

**టీ మీడియా,జులై21, సింగరేణి (కారేపల్లి) :**



సీపీఐ జిల్లా సమితి సభ్యులుగా కారేపల్లి మండలానికి చెందిన ఇద్దరు నేతలకు చోటు లభించింది. ఈనెల 19,20 తేదిలలో మధిరలో జరిగిన జిల్లా మహాసభలలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలో మండలానికి చెందిన మండల అధ్యక్షులు మాధారం కు చెందిన పాపినేని సత్యనారాయణ తో పాటు బాజుమల్లాయిగూడెం కు చెందిన ఉంగరాల సుధాకర్ లు జిల్లా సమితిలో చోటు సాధించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా చైతన్యంతోనే ప్రజా సమస్యల పరిష్కారం లభిస్తుందని ఆ దిశగా ప్రజలను నడిపించనున్నట్లు తెలిపారు. కారేపల్లి మండలంలో వనరులు ఉన్న ఆశించిన అభివృద్ధికి సాధించలేదన్నారు. దీనిపై సమగ్రంగా అధ్యయనం చేసి సీపీఐ శాసనపక్షనేత కూనంనేని సాంబశివరావు ద్వారా ప్రభుత్వ దృష్టికి తేనున్నట్లు తెలిపారు.

# మేం ఇల్లు కట్టుకోలేం

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఆందోళన

- పెరిగిన భవన నిర్మాణ సామగ్రి ధరలు

**టి మీడియా, జులై 21, హైదరాబాద్ బ్యూరో:**
దేవుడు కరుణించినా పూజారి కరుణించలేదన్నట్లుగా మారింది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పరిస్థితి. నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకాన్ని అమలు చేస్తోంది. లబ్ధిదారులను ఎంపిక చేయడంతో వారు పనులను ప్రారంభించారు. దీనిని అదునుగా భావించి కొందరు భవన నిర్మాణ సామగ్రి వ్యాపారులు ధరలు పెంచుతున్నారు. ప్రభుత్వం ఇచ్చే సొమ్ము సరిపోదని భయపడుతున్నారు.

**రూ.5 లక్షలతో సాధ్యమేనా?**
పైలట్ ప్రాజెక్టు కింద మొదట కరీంనగర్ జిల్లాలోని 15 మండలాల్లో దాదాపు 477 ఇళ్లు మంజూరు చేశారు. నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున జిల్లాలోని నాలుగు నియోజక వర్గాలతోపాటు హుస్నాబాద్?లోని రెండు మండలాలను కలిపి దాదాపు 14 వేలకు పైగా గృహాలను కేటాయించాలని ప్రభుత్వం భావించింది. దీనిలో భాగంగా 8000కు పైగా మంజూరయ్యాయి. ఈ కారణంగా చాలాచోట్ల పనులు ప్రారంభమయ్యాయి. మార్కెట్లో ఇళ్ల నిర్మాణ సామగ్రి ధరలు ఎక్కువగా ఉండటంతో రూ.5 లక్షలతో నిర్మించడం సాధ్యమయ్యే పనిలా అనిపించడంలేదని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. మేస్త్రీలు నిర్మాణ ధరలు, కూలీల ధరలు కూడా పెంచారు.



**జిల్లా, మండల కమిటీల ఏర్పాటు**
నిర్మాణ సామగ్రి ధరల నియంత్రణకు జిల్లాలో కమిటీలు వేయాలని ప్రభుత్వం కలెక్టర్లకు సూచించింది. జిల్లా స్థాయిలో కలెక్టర్ ఛైర్మన్‌గా, కన్వీనర్‌గా హౌసింగ్ శాఖ పీడీ, సభ్యులుగా అదనపు కలెక్టరు, ఇతర అధకారులు ఉంటారు. మండల స్థాయిలో తహసీల్దార్, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్, తదితర అధికారులు ఉంటారు.

**ధరలు పెరిగాయి**
ఇల్లు మంజూరు కాకముందుతో పోలిస్తే ధరలు ఇప్పుడు చాలా పెరిగాయని లబ్ధిదారులు వాపోతున్నారు. కంకర, సుతారి, మొరం, సలాక, కూలీ రేట్లు 40 శాతం మేర పెంచారు. ఈ ధరలు తగ్గకపోతే ఇంటి నిర్మాణం పూర్తిచేయడం కష్టమే అని మొరపెట్టుకుంటున్నారు.

**ఇందిరమ్మ ఇళ్లకు బిల్లుల విధానం**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకానికి అర్హులైన లబ్ధిదారులకు నాలుగు దశలలో బిల్లులు చెల్లిస్తారు. లబ్ధిదారులకు కేటాయించిన నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ అవుతాయి. ఇంటి నిర్మాణం జరిగే క్రమంలో ఒక్కో దశలో ఒక్కోలా బల్లులు విడుదల చేస్తారరు. ఆ విరాలు తెలుసుకుందాం.పునాది నిర్మాణ పనులు పూర్తయిన తర్వాత లబ్ధిదారుల ఖాతాలో రూ. 1 లక్ష జమ చేస్తారు.గోడలు నిర్మాణం పూర్తయ్యాక : గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో రూ. 1.25 లక్షలు జమ చేస్తారు.స్లాబ్ నిర్మాణ సమయంలో లబ్ధిదారులకు రూ. 1.75 లక్షలు బ్యాంక్ ఖాతాలో వేస్తారు. ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత లబ్ధిదారులకు రూ. 1 లక్ష ఖాతాలో జమచేస్తారు. కాగా పూర్తి నిర్మాణానికి ఒక్కో లబ్ధిదారునకి రూ.5 లక్షలు ఆర్థిక సాయం ప్రభుత్వం అందిస్తుంది.



## జిల్లా గర్వించదగ్గ శిల్పి బైరోజు చంద్ర శేఖర్

**టీ మీడియా, జులై 21, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా గర్వించదగ్గ శిల్పి బైరోజు చంద్ర శేఖర్ అని మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్.లోక్ నాథ్ రెడ్డి అన్నారు.ఇటీవల సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం నుండి శిల్పకళా రంగంలో ప్రతిభా పురస్కార%శీ% అందుకున్న శిల్పి బైరోజు చంద్ర శేఖర్ ను వనపర్తి లో సోమవారం ఆయన స్వగృహంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా లోక్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ వంశపారంపర్యంగా వస్తున్న శిల్పకళను చిన్ననాటి నుండి నేర్చుకొని ఎన్నో దేవాలయాలకు వందలాది విగ్రహాలను తయారు చేయడం అభినందనీయమని అన్నారు.నలభై ఏళ్లకు పైగా సాగిన ఆయన శిల్పకళా జీవితంలో ఇలాంటి అవార్డులను అందుకోవడం కొత్త ఉత్సాహాన్నిస్తుందని సాహితీ వేత్తగా,వ్యాఖ్యాతగా కూడా బైరోజు చంద్ర శేఖర్ కు మంచి గుర్తింపు ఉందని లోక్ నాథ్ రెడ్డి కొనియాడారు. ఈనాటి కార్యక్రమంలో బిజెపి నాయకులు విజయ్ సాగర్,సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్,దేశి రాములు యాదవ్,వి. శ్రీనివాస్, బొజ్జి బాబు,డా.బి శ్యాం సుందర్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.



## వెంకటసాయినగర్‌లో ఘనంగా బోనాలు

**టీ మీడియా,జులై21, సింగరేణి (కారేపల్లి) :**
కారేపల్లి వెంకటసాయినగర్‌లో కాలనీ వాసులు సోమవారం బోనాల పండుగను జరుపుకున్నారు. కాలనీలోని మహిళలు బోనాలతో ఊరేగింపుగా కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామదేవతలు ముత్యాలమ్మ, బోడ్రాయిల వద్దరు చేరుకున్నారు. గ్రామదేవతలకు అభిషేకాలు నిర్వహించి బోనాలను సమర్పించారు. బోనాల కార్యక్రమంలో కాలనీలో సందడి నెలకొంది. ఈకార్యక్రమంలో చందావతు లక్ష్మణ్, రాంబాబు, కర్ణ, శంకర్, నాగేశ్వరరావు, లక్ష్మణ్, నాగేష్, సర్వన్, ఈశ్వర్, తారాచంద్, వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు మహిళ మృతి



**టి మీడియా, జూలై 21 , పినపాక ప్రతినిధి:**
పిడుగుపాటుకు మహిళ మృతి చెందిన ఘటన సోమవారం పినపాక మండల పరిధిలోని బోటి గూడెంలో చోటుచేసుకుంది. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బోటిగూడెం గ్రామానికి చెందిన కొమరం రమణ (50) గ్రామం పక్కనే ఉన్న పొలంలో నాటు వేయడానికి కూలి పనికి వెళ్లగా, మధ్యాహ్నం ఉరుములతో కురిసిన వర్షానికి పొలంలో పనిచేస్తున్న రమణ సమీపంలో పిడుగు పడటంతో స్పృహ కోల్పోయింది. స్థానికులు స్పందించి చికిత్స నిమిత్తం హాస్పిటల్ తీసుకెళ్లే క్రమంలో రమణ మృతి చెందినట్లు తెలిపారు.

## నిలిచిన రైలు- తప్పిన ప్రమాదం




**టీ మీడియా,జులై21, సింగరేణి (కారేపల్లి):**
సింగరేణి మండలం గేట్ కారేపల్లి సమీపంలోని ఎల్ సి నెం: 4 గేట్ వద్ద డోర్నకల్ జంక్షన్ నుండి భద్రాచలం రోడ్ వైపు వెళ్తున్న గూడ్స్ వ్యాగన్ బోగీల మధ్యలో ఉన్న లింక్ ఊడిపోయిన ఘటన సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. గేట్ మెన్ భుక్య శ్రీను గమనించి వెంటనే లోకో పైలట్ కు గార్డ్ కు సమాచారం ఇవ్వటం తో వెంటనే అప్రమత్తం అయ్యారు.దీంతో పెను ప్రమాదం తప్పింది.వెంటనే రైల్వే సిబ్బంది శ్రమించి గూడ్స్ బోగీల లింక్ ను కలపి మరమ్మతులు చెయ్యటం తో గూడ్స్ కదిలింది.




## అచ్యుతా నందన్ సేవలు మరువలేనివి

- సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను

**టీ మీడియా, జులై 21 ,పాలేరు ప్రతినిధి:**
కేరళ మాజీ ముఖ్యమంత్రి, సీపీఎం మాజీ పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ అచ్యుతా నందన్ సేవలు మరువలేనివని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ అన్నారు.అచ్యుతా నందన్ మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ తిరుమలాయపాలెం మండల కమిటీ తరఫున ఓ ప్రకటన విడుదల చేశారు.అచ్యుతా నందన్ ఆశయాలు సాధనకు కృషి చేస్తామని తెలిపారు తిరుమలాయపాలెం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పద్మనాభుల సుధాకర్ సీపీఐ ఎం మండల పార్టీ సీనియర్ నాయకులు తుళ్లూరి నాగేశ్వరరావు బింగి రమేష్ మండల పార్టీ కార్యాలయం సెక్రెటరీ కొమ్ము నాగేశ్వరరావు మండల పార్టీ కార్యవర్గ సభ్యులు నీరుసుల వెంకటేశ్వర్లు దొడ్డ లింగస్వామి దాసరి మహేందర్ అగ్గిరేకుల నరసయ్య వేగినాటి మంగతాయి కొత్తపల్లి వెంకన్న వెంకటేష్ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ సేవలు మరువలేనిదని మృతి పట్ల విచారణకు వ్యక్తం చేస్తూ సానుభూతి తెలిపారు.



## కార్గే జన్మదిన వేడుకలు

**టీ మీడియా ,జులై 21 ,ఆత్మకూరు:**
ఆత్మకూరులో ఘనంగా ఏఐసిసి అధ్యక్షులు కార్గే గారి జన్మదిన సందర్భంగా ఆత్మకూర్ గెస్ట్ హౌస్ లో పెద్ద ఎత్తున జన్మదిన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేష్ రహమతుల్లా తులసిరాజు యాదవ్ శ్రీను. అక్షర స్కూల్ దామోదర్, నాగేష్, గాలి పంపు శీను, ఎర్రదిన్నె శీను. గణేష్ ముదిరాజు . అబ్దుల్,జాంగిర్ ఉపసర్పంచ్ గంగా తదితరులు పాల్గొన్నారు.

# ఈ పల్లెల్లో పని చేయలేం

- విద్యుత్ కేంద్రాలు, బొగ్గు గనుల ఉద్యోగులు
- ప్రజా ప్రతినిధులతో పైరవీలు

**టి మీడియా, జులై 21, హైదరాబాద్ బ్యూరో:**
తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ కేంద్రాలు, బొగ్గు గనులు అన్నీ పల్లెల్లో ఉండడంతో అక్కడ పని చేస్తున్న ఉద్యోగుల్లో ఎంతో మంది హైదరాబాద్ నగరానికి బదిలీ కోసం తీవ్ర ఒత్తిడి తెస్తున్నారు. జెన్‌కోలో 250 మందికి పైగా, సింగరేణిలో వంద మందికి పైగా ఉద్యోగులు తమను ఎలాగైనా హైదరాబాద్ సిటీలోని ప్రధాన కార్యాలయానికి బదిలీ చేయించాలని ప్రజా ప్రతినిధులతో పైరవీలు చేయిస్తున్నారు. ఇది ఉన్నత అధికారులకు సంకటంగా మారింది. జెన్‌కోకు తెలంగాణ రాష్ట్రంలో రామగుండం, బయ్యారం, కొత్తగూడెం, జూరాల, భూపాలపల్లి, శ్రీశైలం, నాగార్జున సాగర్‌లలో విద్యుదుత్పత్తి కేంద్రాలు ఉన్నాయి.

**విద్యుత్ సౌధకు బదిలీ అడుగుతున్న ఉద్యోగులు**
అట్టడుగు స్థాయిలో పని చేసే ఏఈ మొదలుకుని, ఉన్నత స్థాయిలో ఉండే చీఫ్ ఇంజినీర్ వరకూ ఎక్కువ మంది హైదరాబాద్ నగరంలోని విద్యుత్ సౌధకు బదిలీ అడుగుతున్నారు. మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలతో ఇప్పటికే 250 మందికిపైగా దరఖాస్తులు ఇచ్చారని సమాచారం. విద్యుదుత్పత్తి జరిగే ప్లాంట్లలో నిరంతరం (24 గంటలూ) ఏఈలు, డీఈలు, ఏడీఈలు, ఎస్ఈలు డ్యూటీలో ఉండాలి. ఏ చిన్న సాంకేతిక సమస్య తలెత్తే అవకాశం ఉన్నా, ముందే పసిగట్టేందుకు నిరంతరం యంత్రాలను పరిశీలిస్తూ ఉండాలి. ఇప్పటికే ప్రధాన కార్యాలయంలో చిన్నపాటి క్లర్కులు చేసే కొన్ని పనులు కూడా విద్యుత్ ఇంజినీర్లతో చేయిస్తున్నారు. వారి స్థాయికి తగ్గ పనులు ఇక్కడ పెద్దగా ఉండవు. వాస్తవానికి వారిని విద్యుత్ కేంద్రాల్లో సాంకేతిక అవసరాలకు నియమించాల్సి ఉంది.

**ప్లాంట్లలో పని చేయడానికి ఆసక్తి చూపని ఉద్యోగులు**
మరోవైపు జెన్‌కోలో 80కి పైగా ఏఈ పోస్టులు, 3 సీఈ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పని భారం ఎక్కువగా ఉందని క్షేత్ర స్థాయిలో ప్లాంట్లలో పని చేస్తున్నవారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో సీనియర్ ఇంజినీరుకు రూ.2 లక్షలకు పైగా నెలకు జీత భత్యాలు వస్తున్నా చాలా మంది ప్లాంట్లలో పని చేయడానికి ఆసక్తి చూపడం లేదు. పోస్టులు లేకపోతే ఆన్‌డ్యూటీ లేదా డిప్యుటేషన్ పేరుతో అయినా హైదరాబాద్ నగరానికి తీసుకురావాలని అధికారులను రాజకీయ నాయకులు తీవ్ర ఒత్తిడి చేస్తున్నారు.ఒకవేళ ఉద్యోగులు హైదరాబాద్?కు వస్తే : బొగ్గు గనుల నుంచి హైదరాబాద్ నగరానికి బదిలీ చేయాలని వంద మందికి పైగా ఉద్యోగులు తీవ్ర ఒత్తిడి తెస్తున్నారని తెలుస్తోంది. నిజానికి హైదరాబాద్‌లోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో రోజువారీ కార్యకలాపాలు పెద్దగా ఉండవు. కొత్తగూడెంలోని ప్రధాన కార్యాలయంలోనే పాలనా వ్యవహారాలు అన్నీ సాగుతుంటాయి. కానీ అటు రామగుండం, మంచిర్యాల, భూపాలపల్లి, గోదావరిఖని మొదలుకుని, ఇటు కొత్తగూడెం, మణుగూరు వరకూ పలువురు ఉద్యోగులు హైదరాబాద్‌కు బదిలీ చేయాలని, తమ స్థాయికి తక్కువలో ఉన్న పనులు అయినా చేస్తామని అడుగుతున్నారని తెలుస్తోంది. వారికి ఇక్కడ పనులు ఏం ఇవ్వాలని ఉన్నత అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఒకవేళ ఉద్యోగులు హైదరాబాద్?కు బదిలీ అయితే, వారికి ఏం పని ఇవ్వాలో అని అధికారులు ఆలోచిస్తున్నారని సమాచారం.

## ఉభయ సభల్లో రభస

**(మొదటిపేజీ తరువాయి...)**
ఆపరేషన్ ఎన్నడూ జరగలేదన్నారు. పహల్గాం ఉగ్రదాడిపైనా చర్చిస్తామని తెలిపారు. ఇంతకుముందు పార్లమెంటు బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశంలోనూ ఈ వివరాలను విపక్షాలకు తాము తెలిపామని నడ్డా చెప్పారు.

**పూర్తిస్థాయి చర్చ జరుగుతుంది : రాజ్యసభ ఛైర్మన్**
ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడిపై సభ్యులు కోరుకున్నన్ని రోజులు పూర్తిస్థాయి చర్చ జరుగుతుందని విపక్ష ఎంపీలకు రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ కూడా హామీ ఇచ్చారు. దీనిపై తాను అన్ని పార్టీల నేతలతో మాట్లాడుతానన్నారు. అయితే ఆలస్యం చేయకుండా ఆపరేషన్ సిందూర్‌పై వెంటనే చర్చను మొదలుపెట్టాలని ఖర్గే కోరారు. దీనిపై నడ్డా స్పందిస్తూ, తాము చర్చ నుంచి తప్పించుకునే యత్నం చేయడం లేదన్నారు. ఈక్రమంలో రాజ్యసభ ఛైర్మన్ ధన్‌ఖర్ కలుగజేసుకుంటూ, అన్ని పార్టీల ఎంపీలు పరస్పర గౌరవ భావంతో మెలగాలని కోరారు. పరుష పదజాలాన్ని, వ్యక్తిగత దూషణలను ఏ వేదికపైనా చేయొద్దన్నారు. ఘర్షణలు, విమర్శలు అనేవి అర్ధవంతమైన రాజకీయాలు కానే కావని ఆయన వ్యాఖ్యానించారు. దేశంలో ఏ ఒక్కరు కూడా భారత ప్రయోజనాలను వ్యతిరేకించరని ధన్‌ఖర్ పేర్కొన్నారు. భారత నాగరికతలోని విలువలకు వ్యతిరేకంగా ఉండే నడవడిని విడనాడాలన్నారు. పార్లమెంటు సమావేశాలు అర్ధవంతంగా జరగాలంటే, చర్చలు, సంప్రదింపులు మాత్రమే మార్గాలని జగదీప్ ధన్‌ఖడ్? స్పష్టం చేశారు. భారతదేశ చారిత్రక బలం కూడా చర్చలు, సంప్రదింపులు, సంభాషణలపైనే ఆధారపడి ఉందన్నారు. ఆ బాటలోనే పార్లమెంటు చర్చలను ముందుకు తీసుకెళ్లాలని ఎంపీలకు ఆయన పిలుపునిచ్చారు. అంతర్గత కుమ్ములాటల వల్ల మన శత్రువులకు బలం వస్తుందని, మనల్ని విభజించే సామర్థ్యం వాళ్లకు లభిస్తుందన్నారు.

## పోరాట ఫలితమే కొత్త ట్రాన్స్ఫార్మర్లు

**టీ మీడియా ,జులై 21 ,పాలేరు ప్రతినిధి:**



తిరుమలాయపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో 30 జూన్ 2025న తిరుమలాయపాలెం ఎంపీడీవో కార్యాలయం జరిగిన ప్రజావాణిలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా వినతిపత్రం ఇచ్చిన కూడా అక్కడ ఉన్నటువంటి విద్యుత్ అధికారులు పట్టించుకోక పోవడం వలన ఖమ్మం జిల్లా విద్యుత్ శాఖ ఎస్సీ కి వినతిపత్రం ఇవ్వటం జరిగింది వెంటనే స్పందించిన ఎస్సీ రైతుల బాధలను అర్థం చేసుకొని రెండు ట్రాన్స్ఫార్మర్లను మంజూరు చేయటం జరిగింది అందుకు కేశపురం రైతులు జిల్లా విద్యుత్ శాఖ ఎస్సీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను రైతులకు అందుబాటులో వేయకపోతే పంటపొలాలు వేసే పరిస్థితి లేదని సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు చేసి వినతి పత్రాలు ఇవ్వడం వల్ల కేశపురం గ్రామానికి ట్రాన్స్ఫార్మర్లు వచ్చాయని సిపిఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు. మండల వెంకటేశ్వర్లు. దొడ్డ వెంకన్న అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కేశపురం గ్రామ రైతుల తరపున అభినందన తెలియజేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ దగ్గర రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్న మండలం వెంకటేశ్వర్లు. దొడ్డ వెంకన్న. ఏటికూరి వెంకటేశ్వర్లు. దొడ్డ వీరభద్రం. దొడ్డ శ్రీను. దొడ్డ రామయ్య. కన్నెబోయిన రామయ్య. కన్నెబోయిన వెంకట్ నారాయణ. మండల మరియమ్మ. కన్నెబోయిన ఉప్పలమ్మ తదితరులు.

## శ్రీనును పరామర్శించిన మాజీ ఎంపీ నామ

**టీ మీడియా ,జులై 21 ,కల్లూరు :**



మండలం, ముచ్చవరం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గంగవరపు వెంకటేశ్వరరావు (శ్రీను) తండ్రి గంగవరపు సూర్యనారాయణ సోమవారం ఉదయం పరమపదించారు. ఇట్టి విషయం తెలిసిన వెంటనే బిఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు చరవాణి ద్వారా వెంకటేశ్వరరావు (శ్రీను)ను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారు. వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, సూర్యనారాయణ ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.




## ఉచిత బస్సు ప్రయాణం

- సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

**టీ మీడియా ,జులై 21 ,అమరావతి:**
ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలో మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు కానుంది. దీని అమలుకు సంబంధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు తాజాగా కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ పథకం ప్రజలకు లబ్ధి ఎలా కలిగిస్తుందో స్పష్టంగా తెలిపేందుకు 'జీరో ఫేర్ టిక్కెట్' విధానాన్ని తీసుకురావాలని సీఎం సూచించారు. ఈ టిక్కెట్‌లో ప్రయాణికురాలు ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లింది, టిక్కెట్ ధర ఎంత, అందులో ప్రభుత్వం ఎంత మేర రాయితీ ఇచ్చింది వంటి సమాచారం స్పష్టంగా ఉండాలన్నారు. ఇలా చేస్తే లబ్ధిదారులకు ప్రభుత్వ మద్దతు ఏ స్థాయిలో ఉందో ప్రత్యక్షంగా తెలుస్తుందని సీఎం పేర్కొన్నారు. ఇందుకు అవసరమైన సాఫ్ట్‌వేర్ అభివృద్ధికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.

**ఇతర రాష్ట్రాలలో అధ్యయనం**
సోమవారం సచివాలయంలో సంబంధిత శాఖల అధికారులతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతోన్న ఈ పథకం వల్ల ఆయా ప్రభుత్వాలపై ఎంత వ్యయం పడుతోంది?, మన రాష్ట్రానికి ఇది ఎంత భారంగా మారే అవకాశం ఉందో? సీఎం సమీక్షించారు. ఏ పరిస్థితుల్లోనూ పథకాన్ని ఆగస్టు 15 నుంచి అమలు చేయాలని స్పష్టం చేస్తూ, ముందస్తు ఏర్పాట్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇది మహిళల ఆర్థిక, సామాజిక స్వావలంబనకు దోహదపడే చారిత్రాత్మక పథకంగా సీఎం పేర్కొన్నారు.

**ఆర్టీసీకి భారం కాకుండా**
మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల ఆర్టీసీపై ఆర్థిక భారం పడకుండా చూసేందుకు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలు, నిర్వహణ వ్యయం తగ్గింపు, విభిన్న వ్యూహాల రూపకల్పన అవసరమని సీఎం పేర్కొన్నారు. సంస్థను లాభాల బాటలోకి తీసుకెళ్లే విధానంపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు కీలక సూచనలు చేసారు. ఇకపై రాష్ట్రంలో ఎయిర్ కండిషన్డ్ ఎలక్ట్రిక్ బస్సులే కొనుగోలు చేయాలన్న దిశగా ముందడుగు వేయాలన్నది సీఎం ప్రధాన సూచన. ప్రస్తుతం ఉన్న డీజిల్ బస్సులను కూడా ఎలక్ట్రిక్ బస్సులుగా మారుస్తే నిర్వహణ వ్యయం గణనీయంగా తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇందుకు అవసరమైన విద్యుత్‌ను ప్రభుత్వమే ఉత్పత్తి చేసుకోవాలని, అన్ని ఆర్టీసీ డిపోలలో చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని సీఎం స్పష్టంగా ఆదేశించారు

## జీవో 49ని నిలిపివేసిన రేవంత్

- ఆదివాసీల సంబరాలు

**టీ మీడియా ,జులై 21 ,హైదరాబాద్ :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆదిలాబాద్‌లోని ఆదివాసీలకు శుభవార్తను అందించింది. 'కొమురంభీమ్ కన్జర్వేషన్ కారిడార్' ఏర్పాటు కోసం జారీ చేసిన జీవో 49ని ప్రభుత్వం నిలుపుదల చేసింది. జీవో 49పై స్థానిక ఆదివాసీలలో అనుమానాలు, ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని జీవోను నిలుపుదల చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.జీవోను నిలిపివేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్క, తుడుం దెబ్బ ఆదివాసీ నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఆదివాసీల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని, వారి ఆందోళనలను నివృత్తి చేసే వరకు జీవో అమలును నిలిపి ఉంచాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.జీవో 49 ద్వారా కొమురంభీమ్ ఆసిఫాబాద్‌లో 3 లక్షల ఎకరాల అటవీ భూమిని కన్జర్వేషన్ ఫారెస్ట్ కారిడార్‌గా మార్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే, కన్జర్వేషన్ కారిడార్ వల్ల తమ జీవనోపాధిపై ప్రభావం పడుతుందని ఆదివాసీ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెనక్కి తగ్గింది!